# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 28 జూలై 2024


## అబ్దుల్‌కలాం జీవితం అందరికీ ఆదర్శం

**వేంపల్లె, జులై 27, ప్రభాతవార్త ః**



మాజీ భారత రాష్ట్రపతి, భారత క్షిపణి పితామహుడు డాక్టర్ ఏపీజె అబ్దుల్‌కలాం జీవితం అందరికీ ఆదర్శమని, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లెలో అబ్దుల్‌కలాం 9వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలలు కనండి.. సాకారం చేసుకోండి అని కలాం ఇచ్చిన సందేశం యువతకు తారకమంత్రంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్‌రెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, బాబు, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, వేమా నాగరాజు, వేమయ్య, రవి, వినయ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గోవులను రక్షించిన స్వచ్ఛంద సేవా సంస్థలు

**వేంపల్లె, జులై 27, ప్రభాతవార్త ః**

వేంపల్లె పట్టణ పురవీధుల్లో అనారోగ్యంతో బాధపడుతున్న గోవులను వేంపల్లెకు చెందిన గోసంరక్షణ సేవాసమితి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వేంపల్లె మండల ప్రభుత్వ పశువైద్యాధికారి డాక్టర్ సాదిక్‌బాషా, రిటైర్డ్ వెటర్నరీ ఆఫీసర్ రాజారామ్లతో కలిసి వైద్యం అందించారు. ఒక ఆవు గర్బసంచి సమస్యతో బాధపడుతున్న విషయం తెలియడంతో వైద్యం కోసం ఆ గోవును రక్షించినట్లు తెలిపారు. అలాగే ఒక ఆవు కడుపులో సుమారు 70కిలోల ప్లాస్టిక్‌తో కూడిన వ్యర్థ పదార్థాలు ఉన్నాయని, ఆపరేషన్ చేసి కాపాడినట్లు తెలిపారు. గోవులను యజమానులు వారి ప్రాంతాలకు తరలించి సురక్షితంగా కాపాడాలని, లేనిపక్షంలో సేవా సంస్థల ఆధ్వర్యంలో గండిక్షేత్రంలోని శ్రీవీరాంజనేయస్వామి గోశాలకు తరలించడం జరగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మానవ స్వచ్ఛంద సేవా సంస్థ శాశ్వత ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, గోసంరక్షణ సేవా సమితి సభ్యులు పుల్లగూర గోవర్ధన్, దొంతు సుమన్, గండి వీరాంజనేయస్వామి దేవస్థాన ఛైర్మన్ కావలి కృష్ణతేజ పాల్గొన్నారు.

## నిరుపేద ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ కోసం దరఖాస్తులు ఆహ్వానం

**కడప, జులై 27, ప్రభాతవార్త ః**

గంజికుంట ఫౌండేషన్ ద్వారా ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ గంజికుంట రవీంద్రనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గంజికుంట ఫౌండేషన్ ద్వారా ప్రారంభంలో చేనేతవర్గ విద్యార్థులకు మాత్రమే ఉచిత పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగేదని, కానీ గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలైన అన్ని కులాల ఇంజినీరింగ్ విద్యార్థులకు గంజికుంట బుక్‌బ్యాంకు ద్వారా పుస్తకాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు సుమారు 300మందికి పుస్తకాలు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కావల్సిన విద్యార్థులు వాట్సాప్ ద్వారా లేదా సెల్ నంబరుకు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఇతర వివరాలకు 9059598222, 9848518213 నంబర్లకు వాట్సాప్ చేయాలని ఆయన వివరించారు.

# తహాశీల్దార్లకు బదిలీలు - డిటీలకు కుర్చీలు !

### ఆనందంలో వైకాపా నాయకులు - అయోమయంలో అధికార పార్టీ నాయకులు !

**రాజంపేట ,జులై 27, ప్రభాతవవార్త :**

ఎన్నికల నిమిత్తమై జిల్లాలో బదిలీపై వచ్చిన తాహాశీల్దాలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా జిల్లాల్లోని కలెక్టర్లు మండలంలోని తాహాశీల్దార్లను బదిలీలపై శనివారం అకస్మాత్తుగా రిలీవ్ చేశారు. వీరు ఎప్పుడు వెళతారా కొద్ది రోజులైనా ఇన్‌చార్జి బాధ్యతను అనుభవిస్తామనుకున్న డిప్యూటీ తాహాశీల్దార్లకు ఆ అవకాశం రానే వచ్చి ఇన్‌చార్జిల పేరుతో కుర్చీలు దక్కించుకున్నారు. అధికార పార్టీకి చెందిన మండల స్థాయి నాయకులు నియోజకవర్గ స్థాయి నాయకులలోనూ అయోమయంలో మొదలయ్యాయి. గతంలో అధిక శాతం మండల కార్యాలయాల్లో ఎక్కువ కాలం డిటీలే ఇన్‌చార్జి బాధ్యతలు వహించి అప్పటి వైకాపా నాయకులకు అత్యంత సన్నిహితంగా అనుకూలంగా ఉండి అక్రమంగా అన్యాయమైన బోగస్ పనులను చట్టానికి వ్యతిరేకంగా చేసి ఆ పార్టీ నాయకులకు బారీగా దోపడమే కాకుండా వీరు కూడా బాగానే దోచుకున్నారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలు కావడంతో పొరుగు జిల్లాల నుంచి తాహాశీల్దార్ కార్యాలయాలకు తాహాశీల్దార్లుగా నియయించారు. దీంతో రాజంపేట నియోజకవర్గంలోని కొంత మంది తాహాశీల్దార్లు దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే చందంతో కావాల్సినంత దండుకొని నాయకులకు అధికారులకు మద్యవర్తులతో పబ్బం గడుపుకున్నారు. మరి కొందరైతే చట్ట వ్యతిరేకమైన అవినీతి అక్రమ పనులకు చోటివ్వకుండా విధులు నిర్వహించారు. ఎన్నికలైన అనంతరం అధికశాతం మంది తాహాశీల్దార్లు ఎన్నికల బదిలీపై వచ్చినప్పటికీ ఇక్కడే పర్మెనెంట్ గా ఉండేందుకు ప్రజా ప్రతినిధులు తమ నాయకుల వద్ద బారీగానే ప్రయత్నం చేశారు. ఇదే తరహాలోనే ఎన్నికల కోసం వచ్చిన తాహాశీల్దార్లు ను తరిమేసి ఇన్‌చార్జిలకు అలవాటు పడిన అయా కార్యాలయాల్లోని డిప్యూటీ తాహాశీల్దర్లు ఇన్‌చార్జిల కోసం విశ్వ ప్రయత్నాలు కూడా చేసినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ వారు కోరుకున్న కొండపైనే వాన కురుస్తుందన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం తాహాశీల్దార్లను బదిలీ చేసి ఎట్టకేలకు డిటీలకు ఇన్‌చార్జి బాధ్యతలు కట్టబెట్టడం జరిగింది. దీంతో వైకాపా నాయకుల్లో అబ్బా మన డిటీలే ఇన్‌చార్జులు మన పనులే జరుగుతాయని ఆనంద పడుతుంటే మళ్లీ వాళ్లే వచ్చారా ఇప్పుడేలా అన్న యోచనతో తెలుగు తమ్ముళ్ల అయోమయంలో పడ్డట్టు తెలుస్తోంది.




## జిల్లా కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట సబ్ కలెక్టర్

**రాయచోటి, జులై 27, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి, శనివారం సాయంత్రం రెవెన్యూ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవిని అభినందించి రాజంపేట డివిజన్ అభివృద్ధికి కృషి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.



# విద్యార్థినులపట్ల ఉపాధ్యాయుడు అసభ్యక ప్రవర్తన

**-విద్యార్థినులు తల్లిదండ్రులకు చెప్పడంతో సెలవు నెపంతో పాఠశాలకు డుమ్మా కొట్టిన రవీంద్ర నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు**

**-గత 40 రోజులుగా ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలంటూ పాఠశాలలో ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన**

**లక్కిరెడ్డిపల్లె, జులై 27, ప్రభాతవార్త:**

అభం శుభం తెలియని ఆ చిన్నారులకు చదువు తప్ప మరో ప్రపంచం తెలియని వయసు.పాఠాలు నేర్పించాల్సిన ఆ ఉపాధ్యాయుడు పసి కందులని కూడా చూడకుండా ప్రతిరోజు పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడారు. పాఠశాల తెరిచినప్పటి నుండి నేటి వరకు ప్రతిరోజు తరగతి గదిలో ఆ కీచక ఉపాధ్యాయుడు చేతిలో నలిగిపోయారు. రోజు రోజుకీ ఉపాధ్యాయుడి వేధింపులు ఎక్కువ అయిపోవడంతో భరించలేని ఆ పసికందులు శుక్రవారం సాయింకాలం తల్లిదండ్రులకు చెప్పుకొని బోరున విలపించారు. దీంతో తల్లిదంరడులు పాఠశాలలోనీ ప్రధానోపాధ్యాయులు దృష్టికి తీసుకరావడంతో ఉపాధ్యాయుడు బాగోతం బట్టబయలైంది. ఈ సంఘటన అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలం, రవీంద్ర నగర్ ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. తల్లిదండ్రులు వివరాల కథనం మేరకు.. లక్కిరెడ్డిపల్లె మండలం రవీంద్ర నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు గత 50 రోజులుగా ఆదే పాఠశాలలో తన వద్ద చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం మీడియా దృష్టికి తీసుకొచ్చారు. తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలోని విద్యార్థులను ఉపాధ్యాయుడుపై ఆరా తీయగా రోజు తరగతి గదిలోకి పిలిచి చేతులు వేసి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉంటారని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆ విద్యార్థినులు ఎదురు తిరిగి మాట్లాడితే బెత్తంతో కొట్టేవాడని వారు రోదించారు. బడులు తెరిచినప్పటి నుండి ప్రతి రోజూ కూడా 4,5వ తరగతికి చెందిన పలువురు విద్యార్థినలు పట్ల ఎక్కడ పడితే అక్కడ చేతులు వేసి ఇష్టానుసారంగా అసభ్యకరంగా ప్రవర్తించేవాడని వారు బోరున విలపించారు. ఈ విషయము తెలుసుకున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు సెలవు కాజుతో పాఠశాలకు డుమ్మా కొట్టి ఉపాధ్యాయ సంఘ నేతలతో చిర్చస్తూ రాయబారాలు నడిపే ప్రయత్నం చేసారు. విషయం తెలుసుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకుని అగ్గిచిక ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చిన ప్రతిరోజు పాఠ్యాంశాలు బోధించకుండా విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం ఏమిటని అతనికి మేమే బుద్ధి చెబుతాము అంటూ పాఠశాల ఎదుట నిరసన తెలియజేశారు. ఈ విషయమై లక్కిరెడ్డిపల్లె ఎంఈఓలు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య దృష్టికి తీసుకువెళ్లగా పాఠశాలలోని విద్యార్థులను పిలిపించి మీడియా ఎదుటే పాఠశాలలో జరిగిన విషయంపై ఆరా తీయగా విద్యార్థులు జరిగిన విషయం చెబుతూ కన్నీటి పర్యంతమయ్యారు. 50 రోజులుగా మీ తల్లిదండ్రులకు ఎందుకు చెప్పలేదంటూ విద్యార్థులను ప్రశ్నించగా ఇంట్లో చెబితే గొడవలు అవుతాయని అందుకు చెప్పలేకపోయామని, కానీ రోజు రోజుకీ ఉపాధ్యాయుడి చేష్టలు మితిమీరిపోవడంతో చెప్పాల్సి వచ్చిందని తెలిపారు. అప్పటికే ఉపాధ్యాయ సంఘ నేతలు పాఠశాల వద్దకు చేరుకుని రాజీమార్గాన మండల ఎంఆర్సి కార్యాలయం వద్దకు వస్తే మాట్లాడుకుందాం అంటూ వెళ్లిపోయారు. విద్యార్థినుల తల్లిదండ్రులు తిరగబడడంతో దీంతో చేసేది ఏమీ లేక ఉపాధ్యాయ సంఘ నేతలు నిమ్మ కుండిపోయారు. తమ పిల్లలకు జరిగిన అన్యాయం మరి ఎక్కడ జరగకూడదు అంటే ఆ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లకు కఠిన శిక్ష పడాలని లేదంటే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎంఈఓ చక్రేనాయక్ వివరణ కోరగా ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించరాదని తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచరాణ చేస్తున్నట్లు ఎస్సై విష్ణువర్దన్ తెలిపారు.





# జిల్లాలో 1వ తేదీన వంద శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ జరగాలి

**రాయచోటి, జులై 27, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లాలో 1వ తేదీ వంద శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలని, 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచి పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పీడీ డీఆర్డీఏ, మున్సిపల్ కమిషనర్లు, డీపీవో, ఎంపీడీవోలు, డీఎల్‌డీఓలు, ఎల్డీఎం తదితర అధికారులతో ఆగస్టు 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 2, 22,313 మంది పింఛన్లు లబ్ధిదారులకు రూ.94.34కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జులై 31న నగదు బ్యాంకుల నుంచి డ్రా చేసుకొని రావాలని సూచించారు. లబ్ధిదారులకు ముందస్తు సమాచారాన్ని టామ్‌టామ్ మరియు ఇతర మాద్యమాల ద్వారా అందించి వారు ఇంటి వద్దనే ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, పీడీడీఆర్‌డీఏ సత్యనారాయణ, డీఎల్‌డీవో లక్ష్మీపతి, ఎల్‌డీఎం ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వారికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్ ,జూలై 27 ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి అభిషేకం, కుంకుమార్చన, పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయ దాతలుగా పబ్బుతి చక్రపాణి, సతీమని శ్రీదేవి, ప్రముఖ్య ఆర్యవైశ్య వ్యాపారవేత్త యాదాళ్ల నాగేశ్వరరావు సతీమణి కుమారి, 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు సతీమని నాగమణి , మురారిశెట్టి వెంకటేశ్వర్లు సతీమణి అన్నపూర్ణమ్మ,, కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్దలతో స్వామివారినిదర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ంమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.



## రంగసముద్రం కాలువను పూడ్చిన కబ్జాదారులు

**పోరుమామిళ్ల, జూలై 27 (ప్రభాతవార్త):**



స్థానిక పోరుమామిళ్లలోని శ్రీ వెంకటేశ్వర ప్రైవేటు హైస్కూల్ వెనుక భాగాన ఉన్న పోరుమామిళ్ల నుంచి రంగసముద్రం చెరువుకు పోయే పంట కాలువను భూ కబ్జాదారులు కబ్జా చేయడంతో పాటు పోరుమామిళ్లలో ఉన్న మురికి నీరు, వాన నీరు అలాగే నిలిచిపోయాయని సీపీఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, సీఐటీయూ మండల కన్వీనర్ కుప్పాల పుల్లయ్యలు పేర్కొన్నారు. శనివారం పంట కాలువను పరిశీలించిన వారు మాట్లాడుతూ కబ్జాదారులు ఈ ప్రాంతాన్ని కబ్జా చేయడంతో పాటు రైతులకు అన్యాయం చేసి ఆ ప్లాట్లను ప్రజలకు అమ్ముకో వడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ శాఖవారు గాని, తెలుగుగం డిపార్ట్‌మెంటు వారు, రెవెన్యూ అదికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. తక్షణమే అధకిఆరులు స్పందించి కబ్జాకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే అన్ని కార్యాలయాల వద్ద ఆందక్షళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## మిషన్ వాస్తల్యా అన్నదాన కార్యక్రమం

**కడప వైద్యవిభాగం, జులై 27, ప్రభాతవార్త:**



కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో విస్తృతంగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా కెఎస్ఆర్ఎం కాలేజీ సివిల్ విభాగం ప్రొఫెసర్ వి.గిరిధర్, వారి తండ్రి జ్ఞాపకార్థం వి.శంకరయ్య, మ్యాథ్స్ విభాగాధిపతి, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, అనంతపురం జిల్లా జన్మదినం సంద ర్భంగా రాస్‌మెంటల్లీ రిటార్డేన్ చిల్డ్రన్ కేర్ వారికి తినడానికి కావాల్సిన స్నాక్స్, చాపలు, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజరింగ్ డైరెక్టర్ డా.చంద్ర ఓబుల్‌రెడ్డి, ప్రిన్సిపల్ వీఎస్ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్, అడ్మినిస్ట్రేటీవ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, ప్రొఫెసర్ గిరిధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్‌బాబు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు పరచాలి

**పీఎస్ఎఫ్, ఏఐబీఎస్ఎస్ డిమాండ్**



కడప వైద్యవిభాగం, జులై 27, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు పరచాలని టీడీపీ ప్రభుత్వంను పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీపీ నాగేంద్ర, ఏఐబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ నాయక్ స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పీఎస్ఎఫ్, ఏఐబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ ప్రకాష్, సంజయ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి

కడప వైద్యవిభాగం, జులై 27, ప్రభాతవార్త:



భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా సేవలు అందించిన ఏపీజే అబ్దుల్ కలాంను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని ప్రముఖ ఆర్ఎంపీ డా.మహ్మద్ బాషా అన్నారు. శనివారం హబీబుల్లావీధిలో ఉన్న ఎన్‌బీకే, ఎన్టీఆర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అల్లాబ కాష్ వారి కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఖాజాపీర్, అబ్దుల్, వెంకటేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు

చక్రాయపేట,జులై 27,ప్రభాతవార్త:



జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ నెల 18వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ ఆదివారంతో ముగియనుండగా పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన నాయకుడు పోలిశెట్టి సాయి కుమార్ ఆధ్వర్యంలో శనివారం పులివేందుల నియోజకవర్గం చక్రాయపేట మండలంలోని నాగులగుట్టపల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగు నింపాలని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.జనసేనలో సభ్యత్వ నమోదు అయిన వారికి ప్రమాద బీమా క్రింద ఐదు లక్షలతో పాటు ఆరోగ్యరీతా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.ఈ సభ్యత్వ నమోదుకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అఖిల్,ప్రసాద్,పరమని,శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు కార్డులపై అవగాహన

దువ్వూరు, జులై 27, ప్రభాతవార్త:



అగ్రికల్చర్ మరియు రెవెన్యూ క్షేత్రస్థాయి సిబ్బందితో కౌలు కార్డు జారి చేయుటకు సిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని కౌలు రైతులకు ప్రభుత్వ ఆదేశానుసారం కౌలుదార్లకు కౌలు కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలకు, పంట నమోదు, పంటల భీమా, పంట నష్టపరిహారము మరియు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవడం కౌలు రైతులు కూడ ఉంటుంది అన్నారు. రెవెన్యూ మరియు వ్యవసాయ సిబ్బంది సంయుక్తంగా కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ అలీఖాన్, గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ ఉద్యానవన సహాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి

దువ్వూరు, జులై 27, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసే వారికి బదిలీలు తప్పనిసరిగా ఉంటాయని అందు లో భాగంగానే బదిలీ జరిగిందని మండల తహసీల్దార్ ఉమారాణి అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఉమారాణి బది లీపై నంద్యాల వెలుతున్న సంధర్భంగా స్థానిక రెవెన్యూ సిబ్బంది ఘణంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడు తూ తాను పనిచేసిన 6నెలల కాలంలో అలాగే ఎన్నికల్లో బాగంగా విధుల నిర్వహణకు వచ్చానని స్థానిక రెవెన్యూ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ సహకరించి ఎన్నికల సమయంలో సక్రమంగా పనిచేశారని అందుకు సిబ్బందిని అభినందించారు. ఎన్నికల అనంతరం సొంత జిల్లాకు పోతున్నామని పేర్కొన్నారు. డిప్యూటి తహసీల్దార్ ఆలీఖాన్ మాట్లాడుతూ గత 6నెలలుగా తహసీల్దార్‌గా పనిచేసిన ఉమారాణి ఉమారాణ రెవెన్యూలో చేయవలసిన పనులు గురించి స్థానిక సిబ్బందికి సక్రమంగా వివరించారని ఆమె చేసిన సేవలను కొనిఆడారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, సిబ్బంది, అలాగే తహసీల్దార్లు శ్రీనివాసులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

# చల్లా రాజన్న ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు, జులై 27, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు శ్రీకృష్ణాలయ యాదవ సేవాసమితి అధ్యక్షులు, టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక పాతబస్టాండ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అందుకే తన తండ్రి ఆశయాల మేరకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000మంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని నిరాశ్రయులు, పాదాచారులు, ప్రయాణీకులు పేద ప్రజలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉండటం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో అమ్మవారి ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి తగిన శక్తిని ప్రసాదించాలని ఆయన వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కనూ కడుపునిండా భోంచేసి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాసయాదవ్, బంగి శివప్రసాద్, చింతల రాఘవేంద్ర యాదవ్, టైలర్ ప్రసాద్, బలపనూరు శ్రీనివాసులు, నల్లం రవిశంకర్, జయచంద్ర యాదవ్, రామయ్య గౌడ్, సోమాపురం చక్రవర్తి, యేసునాథరెడ్డి, పూల బాష, నేలటూరు దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలి

బద్వేలు అర్బన్, జూలై 27 (ప్రభాతవార్త):

సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారంగా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రైవేటు టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంటా వెంకటయ్యయాదవ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రతకలేక బడిపంతులు అనే మాట ప్రతి ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకుల జీవితాల్లో అక్షర సత్యమన్నారు. ఎన్ని జీవోలు ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యాసంస్థల వద్ద లంచాలకు అలవాటు పడిన అధికారులు వాటిని పట్టించుకోవడంలో అలసత్వం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా విద్యాసంస్థల వారు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు తరగతులు నిర్వహిస్తూ స్టడీ అవర్స్ పేరుతో ప్రైవేటు టీచర్లను, లెక్చరర్లను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు మేల్కొని చట్టాలు అమయ్యేలా లెక్చరర్లకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రైవేటు సిబ్బంది పాల్గొన్నారు.

# టమోటా పంటలో క్షేత్ర దినోత్సవం

కలికిరి, జులై 27, ప్రభాతవార్త:



కాశీరావుపేటలో రామయ్య గారి టమోటా పొలంలో శనివారం క్షేత్ర దినోత్సవాన్ని కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి వారు ఐసీఏఆర్, ఎన్సిఐపీఎం న్యూఢిల్లీ వారి సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కె.మంజుల మాట్లాడుతూ టమోటా పంటలో అవసరం మేరకు మాత్రమే పురుగు మందులు తెగుళ్ల మందులను వినియోగించి సమగ్ర విధానాలు పాటిస్తే అందులో అవశేషాలను తగ్గించవచ్చునని తెలిపి మన ఆరోగ్యం కాపాడుకోవచ్చుని భూసారాన్ని పెంపొందించుకోవచ్చుని సూచించారు. డా.రాఘవేంద్ర కేవీకే సీనియర్ శాస్త్రవేత్త కీటక విభాగం, ఐసీఏఆర్ – ఎన్సిఐపీఎం, న్యూఢిల్లీ వారు మాట్లాడుతూ టమోటాలో మొదటి నుంచి పాటించాల్సి సమగ్ర సస్యరక్షణ విధానాలైన టమోటా నారు పది మిల్లీ లీటర్ల ట్రైకోడెర్మాను ఒక లీటరు నీటిలో కలిపిన మిశ్రమంలో పాటు ఒక గంట పాటు ముంచి నాటడం పంట చుట్టూ నాలుగు వరుసలు మొక్క జొన్న జొన్న లేదా సజ్జ పంటలను వేయడం 16 వరుసలకు 2 వరుసలు ఎర పంటగా పసుపు రంగు పూల బంతి మొక్కలు నాటడం నీలం జిగురు తదితర వాటిని 5, 5 ఎకరాలకు పంట చివరన 40డబ్ల్యూ/ 60డబ్ల్యూ బల్బులను అమర్చడం ద్వారా పురుగుల ఉధృతిని తగ్గించవచ్చన్నారు. అనంతరం రైతులకు సమగ్ర సస్యరక్షణ ప్రయోగ టమోటా పంటలో ప్రత్యక్షంగా ఈ పద్దతుల ఉపయోగాన్ని చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది, ఆర్ఎస్‌కే సిబ్బంది, 70 మంది రైతులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీఎల్లమ్మ అమ్మవారి జాతర ప్రారంభం

కలికిరి, జులై 27, ప్రభాతవార్త:



కలికిరి పంచాయతీలో గ్రామ దేవతగా వెలసిన శ్రీ ఎల్లమ్మ దేవత అమ్మవారి జాతర శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. జాతర సందర్భంగా ఆలయ ధర్మకర్త రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డి నాయకులు కలికిరి సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనయుడు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి, ధర్మకర్త మండలి సభ్యులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో అలంకరించారు. జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఆదివారం అమ్మవారిరి సిల్లు బోనాలు, రాత్రి చాందిని బండ్లతో అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకోనున్నారు. సోమవారం కల్లిపాటు మహోత్సవ కార్యక్రమం జరగనుంది. కలికిరి పంచాయతీలో యల్లమ్మ అమ్మవారి జాతర సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలికిరి సీఐ మోహన్ తన సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే శనివారం సీఐ మోహన్ మాట్లాడుతూ అమ్మవారి జాతర ప్రశాంతంగా జరిగేందుకు మండల ప్రజలు, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పోలీసులకు సహకరించాలన్నారు. అమ్మవారి జాతరలో రికార్డు డ్యాన్సులు నిషేధించడం జరిగిందని ఎవరైనా చాందినీ బండ్ల వద్ద అశ్లీల డ్యాన్సులు నిర్వహించకూడదన్నారు. చాందినీబండ్ల నిర్వాహకులు కచ్చితంగా పోలీసు నిబంధనలు పాటించాలన్నారు. అతిక్రమించి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గొప్ప మేధావి అబ్దుల్ కలాం

**బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషన్ రెడ్డి**

ఖాజీపేట, జూలై 27, ప్రభాతవార్త:



ప్రపంచం మెచ్చిన మేధావి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషన్ రెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సంధర్భంగా శనివారం ఖాజీపేటలోని బీరం రెడ్డి శ్రీధర్ రెడ్డి పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా బిజెపి నాయకులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశంలో అణు, శాస్త్రీయ రంగాలకు సరికొత్త మార్గనిర్దేశణం చేసిన దార్శనికుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా.ఏపీజే అబ్దుల్ కలాం అని అన్నారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితంలో సంపాదించింది అంతా మొత్తం ప్రజలకే తన దత్తత తీసుకున్న గ్రామానికి ఖర్చు పెట్టిన గొప్ప మేధావి భారతదేశంలోనే కాక ప్రపంచం మొత్తంమీద ఉన్న అందరికి ఆదర్శ వ్యక్తి అందరిలో స్ఫూర్తి ప్రదాత కలలు కనండి కలల సహకారం కోసం కష్టపడండి అని చెప్పినటువంటి వ్యక్తి అని ఆయన సేవలను కొనిఆడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అజయ్, శంకుపల్లి మహేష్ రెడ్డి, బొమ్మన విజయ, పద్మావతి భాయ్, ప్రదీప్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ సంపులో పడి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

యర్రగుంట్ల, జూలై 27, ప్రభాతవార్త:



యర్రగుంట్ల మండలంలోని కలమల్ల గ్రామంలోని ఆర్‌టిపిపిలో గల డీ మినరల్ వాటర్ ప్లాంటులో వ్యక్తి మృతదేహం లభించినట్లు హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే..జమ్మలమడుగు పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన 50సంవత్సరాల వయస్సు గల వికలాంగుడు అయినటువంటి హుస్సేన్ బాష 2003 సంవత్సరం నుండి మినరల్ ప్లాంటులో జేపీఏగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రోజు విధులకు వెల్లిన హుస్సేన్ బాష ప్లాంటు వద్ద వాటర్ శాంపిల్ తీసుకొని రావుటకు పోయి ప్రమాదవశాత్తు క్లారిఫైడ్ బ్రిడ్జి కింద పడి చనిపోయినట్లు ఆయన తెలిపారు. మృతుని ఎడమ మక్కి వద్ద గోకుడు గాయం ఉన్నట్లు, శనివారం నాడు ఉదయం 10:30గంటలకు మృతదేహాన్ని బయటకు తీసి తదుపరి విచారణ కోసం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రమణారెడ్డి తెలిపారు.

# రోడ్ల విస్తరణ పేరుతో మార్కింగ్ వేయడంలో ఆంతర్యమేమిటి

**మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి**

ప్రొద్దుటూరు, జూలై 27, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని ఆంధ్ర కేసరి రోడ్డులో 100అడుగుల రోడ్ల విస్తరణ పేరుతో మార్కింగ్ వేయడంలోని ఆంతర్యం ఏమిటని మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి ప్రశ్నించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్‌పర్సన్ ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి నిధులు మంజూరు కాకుండా ఆదేశాలు జారీ చేసిన దాఖలాలు లేకుండా రోడ్డు విస్తరణకు మార్కింగ్ వేయడంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురౌతున్నారని అన్నారు. ఆంధ్రకేసరి రోడ్డులో 100అడుగుల రోడ్డు విస్తరణ నిమిత్తం వేసిన మార్కింగ్‌లో ఇళ్లు, దుకాణాలు, నూర్‌బాషా మజీద్, ఖబరస్తాన్ కూడ ఉన్నాయన్నారు. ఆంధ్రకేసరి రోడ్డులోని ప్రతి ఒక్క ఇంటికి 25 నుండి 35అడుగుల మేర మార్కింగ్ వేశారన్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురౌతున్నారని, స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి రోడ్ల విస్తరణలో ఒక స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో మున్సిపల్ పరిధిలోని పలు రోడ్లను విస్తరిస్తారు అన్న సమాచారం ఉందన్నారు. అప్పటి నుండైనా ముందుగా ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకొని రాగా, తాము మున్సిపల్, ఆర్‌అండ్‌బి అధికారులను సమాచారం కోరగా వారు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆదేశాల మేరకే మార్కింగ్ వేశామని చెప్పారని వివరించారు. తాము అభివృద్ధి పనులకు అడ్డంకి కాదని, కానీ ముఖ్యమంత్రి ఆదేశాలు, నిధుల మంజూరు కాకుండా పనులు ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రొద్దుటూరుకు ప్రస్తుతం వరదరాజుల రెడ్డి, కొండారెడ్డి, సురేష్ నాయుడు, ప్రవీణ్‌కుమార్ రెడ్డి మొత్తం నలుగురు ఎమ్మెల్యేలని, ఏదైనా పని ప్రారంభించే సమయంలో వారంతానైనా కనీసం చర్చించుకోవాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ సీఎస్ ఖజామొహిద్దీన్, కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి, మన్నె సత్యం, జీలాని, మునివంశీధర్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, అనిల్, నాయకులు పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయానికి సీసీ కెమెరాల వితరణ

ఖాజీపేట, జూలై 27, ప్రభాతవార్త:



ఖాజీపేట అయ్యప్ప స్వామి దేవాలయానికి ఐ టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి శనివారం సీసీ కెమెరాల వితరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆలయ భద్రత కొరకు ఐ టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి సీసీ కెమెరాల వితరణ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కారం శెట్టి సుబ్బారావు, సెక్రటరీ ఉండేల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

బద్వేలు అర్బన్, జూలై 27 (ప్రభాతవార్త):



నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తప్పక కృషిచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శనివారం ఆమె తన కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరించేందుకు తానెప్పుడూ ముందుంటానని ఆమె తెలిపారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన నిమ్మకాయల గురివిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ పుత్తా శ్రీరాములు, అమర శివరామక్రిష్ణా రావుతో పాటు పలువురిని పరామర్శించి ఎమ్మెల్యే సుధ వారికి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ పోలిరెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, వైస్ చైర్మన్ సాయి క్రిష్ణ, వీరితోపాటు మరికొంతమంది అనారోగ్యానికి గురైన వారిని పరామర్శించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి ఓబుల్‌రెడ్డి, చిన్న పోలిరెడ్డి, యద్దారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, కామిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నిమ్మకాయల శేఖర్‌రెడ్డి, శివారెడ్డి, చింతలచెరువు నారాయణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేసీ కెనాల్‌కు నీటిని విడుదల చెయాలని వినతి పత్రం

మైదుకూరు జులై 27, ప్రభాతవార్త:



ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీవర్షాలకు శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ స్థాయిలో వరదజలాలు వస్తున్నాయని, ఇప్పటికే నీటిమట్టం 865 అడుగులు పైబడి రావడం జరిగిందని కావునా అధికారులు నీరు విడుదలకు చర్యలు తీసుకొవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మైదుకూరు కేసికేనాల్ డివిజనల్ సీనియర్ అసిస్టెంట్ అన్వర్ బాషాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరము మైదుకూరు డివిజన్‌లోని కేసీ కెనాల్ బెల్టుకు మాత్రమే నీళ్ల రాకపోవడం వల్ల పంటలు లేక రైతులు తీవ్రంగా నష్టపొయారని.ఈసంవత్సరమైనా సకాలంతొ నీళ్ల వదిలి రైతులు వరిపంట పండించుకొనే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని కోరారు.కాలువలలో అక్కడక్కడ కంప చేట్లు,జమ్ము పెరిగిందని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.శ్రీశైలంలో 865 అడుగుల పైబడి నీటిమట్టం ఉన్నందున వెంటనే కేసీ కెనాల్‌కు నీటిని విడుదల చేయాలని అదే విధంగా కేసీ కెనాల్ పరిధిలోని చేరువులను నింపవలేనని కోరారు.ఈ సంవత్సరమైనా సకాలంలో నీళ్ల వదిలి రైతులు నారుమళ్లు పోసుకునే విధంగా అధికారులు స్పష్టమైన ప్రకటన చేయాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్దమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సమితి సభ్యులు గోశెట్టి రామ్మూర్తి,రైతుసంఘం నాయకులు రైతులు కొమ్మినేని చెన్నయ్య,చంద్ర ఓబుళరెడ్డి, కొమ్మినేని లక్షుమయ్య,కంచం నారాయణ,బురుగోళ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజయోగమే పరమ ఔషధం

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 27, ప్రభాతవార్త:



రాజయోగమే దివ్య ఔషధమని రాజయోగి విజయ్, బ్రహ్మకుమారీ శాంత తెలిపారు. స్థానిక విజయనగరం వీధిలోని ఓంశాంతి భవన్‌లో శనివారం ఏర్పాటుచేసిన ఆత్మీయ స్నేహ మిళినం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హుబ్లీ నుండి విచ్చేసిన మోటివేషనల్ స్పీకర్, స్ట్రెస్ మేనేజ్మెంట్, రాజయోగ ట్రైనర్ రాజయోగి విజయ్, ఓం శాంతి భవన నిర్వాహకురాలు బికె శాంత రాజయోగ సాధనతో సంతోషమయజీవన విధానం కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్య వ్యవహారంలో భౌతిక సాధనాలకే పరిమితమైన మనిషి నానాటికి ఆనందం, సంతోషాన్ని కోల్పోతున్నారని, సమాజంలో పెరుగుతున్న పోటీని అధిగమించే ప్రయత్నంలో పలురకాల రుగ్మతలను, టెన్షన్, డిప్రెషన్‌లకు గురవుతూ మానసిక ప్రశాంతతకు పూర్తిగా దూరం అవుతున్నారన్నారు. మానవహితానికి, మనోవికాసానికి రాజయోగ సాధనం ఓ అద్వితీయమైన దివ్య ఔషధం అని, రాజయోగ సాధనలో మనిషిలోని కామ, క్రోద, లోభ, మోహం అనే అహంకారాలనే పంచవికారాలు తోలగి, నిద్రలేని సమస్యలు పలు మానసిక ఒత్తుడుల నుండి పూర్తిగా ఉపశమణం లభిస్తుందన్నారు. రాజయోగం మానవునికి సంయమనం భోదిస్తుందని, ఆచరణలో తులనాత్మకతను ఇస్తుందన్నారు. మనో నిశ్చలంతో భగవంతుని ధ్యానించడం వల్ల మనిషి వ్యవహారంలో సరళత, సంకల్పంతో దింపుల్, సంస్కారాలలో సరళత, మాటలో మధురత, నిద్రలో నిశ్చిందద సాధించవచ్చునన్నారు. అనంతరం జిజ్ఞాసువులకు రాజయోగం సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

# మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ ద్వారా రక్తదానం

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 27, ప్రభాతవార్త:



స్థానిక రామ్ బాబు హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న తిరుపతయ్య అనే వ్యక్తికి రక్తం తక్కువగా ఉండటంతో బి పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మేఐహెల్ప్‌యూ సభ్యుడు అశోక్‌కుమార్ చేత రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మోరె లక్ష్మన్‌రావు, ఫౌండేషన్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, అహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు. రక్తదాత అయినటువంటి అశోక్‌కుమార్‌కి వారు ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 79972 65096 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలి

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 27, ప్రభాతవార్త:

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను నిర్మించి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించి వలసలను, కరువును నివా రించాలని నూతన ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేస్తూ, శనివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక



తహ సీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డికి, డిప్యూటీ తహసీల్దార్ వెంకటసాయినాథ్ రెడ్డికి ప్రగతి శీల రెవల్యూషనరి విధ్యార్థి యువజన సంఘం(పిఆర్ఎస్‌వైఎఫ్) ఆధ్వర్యంలో శనివారం నాడు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సంధర్భంగా తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ వెంకటసాయినాథ్ రెడ్డిలు స్పందిస్తూ ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి కృషి చేసి నిరుద్యోగ, యువతీ యువకులకు ఉపాధి కల్పనకు తోడ్పాటు ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర బాబు, పిఆర్ఎస్ వైఎఫ్ ప్రొద్దుటూరు పట్టణ నాయకులు బాషా, నరేంద్ర, తారక్, అబ్దుల్లా, రాజేష్, జయంత్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

రాయచోటి, జులై 27, ప్రభాతవార్త:



శిక్షా సప్తాహ్‌లో 6వ రోజు స్థానిక మాసాపేట సుగవాసి రాజారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో కలిసి విద్యార్థినీ విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ భూతాపం ఏటికేడు పెరుగుతూనే ఉందని దీనిని తగ్గించకపోతే భవిష్యత్తు తరాలు గ్రీష్మతాపంతో అంతరించిపోతారన్నారు. ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం చూసి సంతోషం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో ఏకో క్లబ్‌లోని విద్యార్థులు పాఠశాల పరిసరాల శుభ్రత, నీటి యాజమాన్యం, విద్యుత్తు వినియోగం వంటి వాటిలో చురుగ్గా పాల్గొని భవిష్యత్తులో మంచి పౌరులుగా రూపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులు జగదీశ్వరయ్య, మనోహర్‌రెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వంట ఏజెన్సీ అధ్యక్షులు గిరి పాల్గొన్నారు.

## ప్రపంచానికే ఆదర్శం డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం : మేడా

రాజంపేట, జులై 27, ప్రభాతవవార్త :



ప్రపంచానికే ఆదర్శం ప్రపంచ మేధావి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని తెలుగు దేశం రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్బంగా శనివారం రాజంపేటలోని తన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి పుష్పాంజలి సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం వర్ధంతి దేశంలో అణు, శాస్త్రీయ రంగాలకు సరి కొత్త మార్గ నిర్థేశన చేసిన దార్శినికుడు అన్నారు. యుతకు స్ఫూర్తి భారతదేశ మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అనే చెప్పారు. ఆయన జీవితంలో సంపాదన మొత్తం ప్రజలకే అంకితం చేశారన్నారు. దత్తత తీసుకున్న గ్రామానికి ఖర్చు పెట్టిన గొప్ప మేధావి, భారతదేశంలోనే కాక, మొత్తం ప్రపంచానికే ఆదర్శమైన వ్యక్తి అన్నారు. ఆయన కన్న కలల సకారం కోసం కష్టపడండని ప్రతి ఒక్కరూ కలలు కనండని చాటి చెప్పిన మేధావి ఆయనే అన్నారు. ఆయన స్ఫూర్తి తోనే ప్రతి ఒక్కరూ జీవించాలని ఆయననే ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్బంగా ఆయన కొనియాడారు. రాజంపేటలోని పలువురు నాయకులు వారి వారి కార్యాలయాల్లో అబ్దుల్ కలాం 9 వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు. కొంత మంది ఆయనకు స్ఫూర్తిగా పాఠశాలల్లోనూ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ మొక్కలు నాటారు.

## ఉచితంగా హెల్మెట్ల పంపిణీ

కడప లీగల్, జులై 27, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు హెల్మెట్ ఉపయోగించడంపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయశాఖాధికారి సంస్థ ఛైర్మన్ శ్రీమతి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫక్రుద్దీన్‌లు తెలిపారు. భాకరాపేటలో గల హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అనంతరం హిందుస్తాన్ యాజమాన్యం సహకారంతో ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. భాకరాపేట నుంచి మాధవరం సర్కిల్ వరకు రోడ్డుషో, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ కృష్ణమూర్తి, హిందుస్తాన్ పెట్రోలియం లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఓబయ్య, చీఫ్ మేనేజర్ సతీష్, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ అధికారులు, కార్మికులు, మహిళలు, కోర్టు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నీటి సమస్యపై శరవేగంగా స్పందించిన ప్రభుత్వం

### - నీటి కోసం బోరు.. పుష్కలంగా నీరు - ఆసుపత్రి వర్గాలు హర్షం

తంబళ్లపల్లె, జులై 27, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత 5 మాసాలుగా నీటి సౌకరనయం లేదు. ఈ సమస్యపై మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. తన సొంత నిధులతో ట్యాంకర్లతో నీటిని కొని విధి లేని పరిస్థితిలో శుక్రవారం స్థానిక టీడీపీ నాయకులు, తంబళ్లపల్లె మీడియాను ఆశ్రయించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలోని నీటి సమస్యపై తంబళ్లపల్లె మీడియా అధికారుల వైఫల్యం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై పలు రకాలుగా పతాక శీర్షికన దుమ్మెత్తి పోశాయి. శనివారం ఉదయమే నూతన కూటమి ప్రభుత్వం శరవేగంగా స్పందించి ఆసుపత్రి నీటి కష్టాలపై వెంటనే స్పందించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఉదయం 10 గంటలకే బోరు ఇంజిన్ ఆసుపత్రిలో ప్రత్యక్షమై డ్రిల్ చేశారు. బోరు బావిలో నీరు పుష్కలంగా పడడంతో మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్యతో పాటు డాక్టర్లు, వైద్య సిబ్బంది ఆనందానికి అవధులు లేవు. తంబళ్లపల్లె టీడీపీ కూటమి నాయకులు పురుషోత్తం, బేరి శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, సుబ్రమణ్యం, గంగుల్‌రెడ్డి, సామిరెడ్డి, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామలక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఇందుకు ఆసుపత్రి నీటి సమస్య పరిష్కారమే అన్నారు. మెడికల్ అధికారి వెంకటరామయ్య సమస్య పరిష్కారం కోసం స్పందించిన టీడీపీ కూటమి నాయకులకు, జిల్లా వైద్య ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తంబళ్లపల్లె ఐటీఐలో విద్యార్థులకు ఇంటర్వ్యూలు

తంబళ్లపల్లె, జులై 27, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని శ్రీటీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో శనివారం ఇన్‌చార్జి ప్రిన్సిపల్ నాగరాజు ఆధ్వర్యంలో 2వ విడత విద్యార్థుల అడ్మిషన్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఐటీఐలోని ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్ మెన్, సివిల్ కోర్సులకు రిజిస్ట్రేషన్ చేసుకున్న 63 మంది విద్యార్థులకు గాను 60 మంది విద్యార్థులు హాజరై తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో వారికి నచ్చిన ట్రేడుల్లో అడ్మిషన్లు పొందినట్లు ఇన్‌ఛార్జి ప్రొన్సిపల్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో ఇన్‌స్ట్రక్టర్లు అశోక్, సురేంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఎంపీడీవో క్లాస్

తంబళ్లపల్లె, జులై 27, ప్రభాతవార్త:



మండలంలో టెన్త్ క్లాస్ విద్యార్థుల భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని తంబళ్లపల్లె ఎంపీడీవో కృష్ణమూర్తి హెడ్మాస్టర్లకు సూచించారు. శనివారం ఆయన తంబళ్లపల్లె జిల్లా పరిషత్ హైస్కూలును ఆయన తంబళ్లపల్లె జిల్లా పరిషత్ హైస్కూలును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ అధ్యాపకుల పాఠ్యాంశాలను గ్రహించి కష్టపడి పదవి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని క్రమశిక్షణతో పాటు విద్యలో రాణించాలని సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులతో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## టీబీ రహిత సమాజానికి చేయూత నివ్వాలి

పీలేరు, జులై 27 ప్రభాతవార్తః



క్షయవ్యాధి వ్యాప్తి నిర్మూలనకై విద్యార్థులు బాధ్యత తీసుకుని టీబీ రహిత సమాజానికి చేయూత నివ్వాలని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సీఎన్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులయు వయోజన బీసీజీ టీకా ప్రయోజనాలు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఆరోగ్య సమస్యల నిర్మూలనకు మంచి వనరులని అడల్ట్ బీసీజీ కార్యక్రమం జయప్రదం విషయంలో మీకుటుంబంలో, గ్రామంలో 60 సంవత్సరాలు పైబడిన వారు మధుమేహ వ్యాధిగ్రస్తులతో పాటు, వారి కుటుంబ సభ్యులకు ఖచ్చితంగా బీసీజీ టీకా వేసుకునేలా సహకరించాలన్నారు. ఎలాంటి అపోహాలకు తావులేదని డాక్టర్ చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో సమాజసేవ అలవర్చుకునే ప్రతి విద్యార్థి లక్ష్యసాధనలో బాగా రాణిస్తారని తలపుల వైద్యాధికారి చంద్రశేఖర్ నాయక్ అన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ మహేష్, సెక్రటరీ భాస్కర్, కోశాదికారి చెంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, లయన్స్‌క్లబ్ మెంబర్సు సీహెచ్ఓ ఆయేషా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాంది ఫౌండేషన్ ద్వారా ఉపాధి నైపుణ్యాలపై శిక్షణ

పీలేరు, జులై 27 ప్రభాతవార్తః

స్థానిక సీఎన్ ఆర్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మహేంద్ర కంపెనీ ఆధ్వర్యంలో నాంది ఫౌండేషన్ వారు ఆరు రోజులు పాటు ఉపాధి నైపుణ్య అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల కరెస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్బంగా ట్రైనర్ నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, విశ్లేషణ, నైపుణ్యం సమాచార నైపుణ్యం డిజిటల్ మార్కెటింగ్ ఉద్యోగ అవకాశాలపై రాష్ట్రంలో డిగ్రీ విద్యార్థులకు మహేంద్ర కంపెనీ వారి సౌజన్యంతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి వారికి సర్టిఫికేట్ ప్రధానం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాంది ఫౌండేషన్ సభ్యులు మస్తాన్‌బాబు, నరసింహారావు, కళాశాల కరెస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై చెంగుమన్న చమర్తి

రాజంపేట, జులై 27, ప్రభాతవవార్త :



వైకాపా నాయకులు చేస్తున్న ఇసుక అక్రమ రవాణాపై రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు చెంగుమని అధికారులపై తీవ్రస్థాయిలో ధ్వజం ఎత్తారు. శనివారం ఆయన తన కార్యాలయంలోని పలువురు తెలుగుదేశం నాయలకులు, కార్యకర్తలతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదికారులు అక్రమాల పట్ల వైకాపా నాయకులకు దాసోహమై దోచి పెడుతున్నారన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై సుమూరు 50 రోజులు కావస్తున్నప్పటికీ అక్రమ నాయకులకు అడుగులకు మడుగులు వత్తే అలవాట్లను ఇంకా మార్చుకోలేదన్నారు. అధికారుల తీరు మారకపోతే తీవ్ర స్థాయిలో పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందని హెచ్చరించారు. నిర్మాణ రంగానికి బాసట నిస్తూ వేగంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలనే కీలమైన నిర్ణయాలతో కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తే అటు భవన కార్మికులు ఇటు నిర్మాణ రంగం ఊపందుకుంటుదనే యోచనతో ప్రభుత్వం పని చేస్తుంటే దానికనుగుణంగా వాటిని ప్రజల్లోనికి తతీసుకు వెళ్లి అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వ శాఖ అధికారులు వైకాపా అవినీతి ప్రభుత్వ ఊబిలోంచి ఇంకా తేరుకోక పోవడం శోచనీయం అన్నారు. దొంగ చేతులు దాపున పెట్టిన దాగవు అన్న చందంగా అక్రమ నాయకులతో కలసి చేసిన అవినీతి పనులు అధికారులు మానుకోలేక ఉన్నట్లు తెలుస్తుందన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఇప్పటికీ జరుగుతున్నప్పటికీ పోలీసులు, అధికారులు అరికట్టలేక పోతున్నారన్నారు. తొందరలో రాజంపేట కు ఇసుక రీచ్ ఏర్పాటు కోసం కలెక్టర్‌కు ప్రతిపాధన పంపి అక్రమ రవాణాను అడ్డుకొని భవన కార్మికులకు నిర్మాణ రంగానికి మేలు చేస్తామని అధికారుల అక్రమ అవినీతి తీరులపై కొరడాలు ఝుళిపిస్తామని కూడా ఆయన తీవ్రస్థాయిలలో ధ్వజం ఎత్తారు. ఈ కార్యక్రమమంలో రాష్ట్ర రోడ్డు రవాణా మాజీ డైరెక్టర్ గుల్జార్ భాషా, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రమణ్యం నాయుడు, పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రమణ్యం నాయుడు, సతీస్ రాజు, ఎస్‌కే కరీం, జిలానీ బాషా, మరికొంత మంది సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అత్తను కడతేర్చిన అల్లుడు

### భార్యను కాపురానికి పంపలేదని హత్య

కేవీ.పల్లె, జులై 27 ప్రభాతవార్తః

మండలంలోని నారమాకులపల్లెలో దారుహహత్య చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు నారమాకులపల్లెకి చెందిన ఆరేటి నీలావతి అనే మహిళను అల్లుడు విజయ్‌కుమార్ దారుణంగా కర్రతో కొట్టి చంపిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఎన్నికల సమయంలో నీలావతి పెద్ద కుమార్తె రెడ్డిసుధాకు అల్లుడు విజయ్‌కుమార్‌కు మధ్య వివాదాలు రావడంతో ఇంటికి తీసుకువచ్చి కుమార్తెను ఇంటి వద్ద ఉంచుకుంది. శుక్రవారం అల్లుడు విజయ్‌కుమార్ సొంత ఊరు చిత్తూరు నుంచి నారమాకులపల్లెకి వచ్చి అత్తతో వాగ్వాదం చేశాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం పొడవాటి కర్ర తీసుకుని అత్త తలపై బలంగా కొట్టడంతో సంఘటనా స్థలంలోనే కుప్పకూలి మతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్‌సీడీసీ సర్వేపై డీపీఎంఓ తనిఖీ



పీలేరు, జులై 27 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని చింతపర్తి పీహెచ్‌సీ నందు డిప్యూటీ డీపీఎంఓ వేణుగోపాల్‌రావు, డాక్టర్ శ్రీవిద్యలు శనివారం ఎల్‌సీడీసీ సర్వే తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీపీఓ మాట్లాడుతూ సర్వేలో చర్మంపైన స్పర్శలేని మచ్చలను గుర్తించాలని తెలియజేశారు. అలాగే డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ స్పర్శలేని మచ్చలు గుర్తించి డాక్టర్‌ను సంప్రదించి కేసును నిర్ధారణ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆగస్టు రెండవ తేదీ వరకు ఇంటింటి సర్వే జరుగుతుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఇందిరా రాణి, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, ఆశలు పాల్గొన్నారు.

## శ్రీయల్లమ్మ జాతరకు ప్రత్యేక బస్సులు

పీలేరు, జులై 27 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని కలికిరి మండలంలోని కలికిరిలో వెలసిన శ్రీయల్లమ్మ తల్లి జాతర ఓ ప్రత్యేకం. శ్రీయల్లమ్మ తల్లి దేవతను దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు పట్టణ పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రజల సౌకర్యార్థం పీలేరు డిపో మేనేజరు బండ్లకుమార్ 28, 29 రెండు రోజులు ప్రత్యేక బస్సులను నడుపుచున్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీలేరు–కలికిరి 12, కలికిరి–సోమల 5, కలికిరి– కలకడ 5, కలికిరి– మదనపల్లె 4, కలికిరి–సదుం 2 బస్సులు మొత్తం 28 ప్రత్యేక బస్సులు నడపుచున్నట్లు తెలిపారు. అలాగే ఆడికత్తిక సందర్భంగా పాకాల వద్ద గల ఊట్లవారిపల్లెలో కొలువైన శ్రీసుబ్రహ్మణ్యస్వామి వారి దర్శనార్థం 29, 30 రెండు రోజులు పీలేరు నుంచి 5, దామలచెరువు నుంచి 2, కల్లూరు నుంచి 3 బస్సులు నడుపబడును కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దైవ కపకు పాత్రులు కాగలరని కోరారు.

## భూకబ్జాదారుల భరతం పట్టండి



మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :

డికేటి, చుక్కల భూములు, 22–ఎలకు సంబంధించి భూకబ్జాదారులుగా ఉంటున్న వైకాపా నేతల భరతం పట్టాలంటూ రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే సంచలనం రేపిన సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదంపై నిజాలు ఒక్కొక్కటిగా భయట పడుతున్నాయన్నారు. వైసిపి నేతలు ఇటీవల చేసిన ఆరోపణలపై స్పందిస్తూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబసభ్యుల పేరుతో అనేక డాక్యుమెంటు భూ దందాలకు సంబంధించి ఉన్నాయన్నారు. వైకాపా నాయకులు ద్వందవైఖరి వీడాలని తెలిపారు. పెద్దిరెడ్డి భూ కబ్జాలపై గత 3రోజులుగా వందలాది మంది భూ కబ్జాలకు సంబంధించిబాధితులు అర్జీ రూపంలో విన్నవిస్తున్నారన్నారు. వలసపల్లె, బికెపల్లి ప్రాంతాల్లో అనేక ఎకరాలు కబ్జాకు గురయ్యాయన్నారు. ఈ ఘటనలో నిందితులును కఠినంగా శిక్షించాలని కోరారు. అదే విధంగా ముఖ్యమంత్రిపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, ప్రభాకర్, జయమ్మ పాల్గొన్నారు.

## నూతన చట్టాలతో దేశానికి ప్రమాదం

### ఐలు రాష్ట్ర కోశాధికారి రమేష్‌బాబు




మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త క్రిమినల్ చట్టాలు దేశానికి ప్రమాదకరంగా ఉన్నాయని అఖిలభారత న్యాయవాధుల సంఘం(ఐలు) రాష్ట్ర కోశాధికారి, న్యాయవాది ఎస్.రమేష్‌బాబు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎన్‌జిఓ హోమ్ నందు ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన చట్టాలపై ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కమిటీ ఉపాధ్యాక్షులు పివి.ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ దేశంలో వలస పాలకులు తీసుకొచ్చిన చట్టాలు కొనసాగించకూడదంటూ వాటి స్థానంలో కొత్త చట్టాలను కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. కొత్త చట్టాల్లో మార్పులు చేసిన దాఖాలు లేవని పాత చట్టాలను పేర్లు మార్చారన్నారు. అధికారులకు, పోలీస్ వ్యవస్థకు మరిన్ని అధికారాలు ఇచ్చేలా కొత్త నేర చట్టాలు ఉన్నాయన్నారు. వీటితో సామాన్య ప్రజలు హక్కులు కోల్పోతారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కోశాదికారి హరిశర్మ, బార్ అసోసియేట్ కార్యదర్శి భయ్యారెడ్డి, జిల్లా నాయకులు సోమశేఖర్, భాగ్యమ్మ, షాజహాన్, సుజాత, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సాగుపంటలో అవసరం మేరకే మందులు వాడాలి

### ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల



మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :

రైతులు సాగుపంటల్లో అవసరం మేరకు మాత్రమే పురుగుల మందులు, తెగుళ్ళు మందులను వినియోగించాలని కేబికే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.మంజుల తెలిపారు. శనివారం కలికిరి కృషివిజ్ఞాన కేంద్రం, ఐసిఏఆర్ఏఎన్‌సి ఐటీఎంన్యూఢిల్లీ వారి సహకారంతో టమోటా పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. రూరల్ మండలంలోని కాశీరావుపేట రామయ్య టమోటా పంటలో ఈకార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ భూసారాన్ని పెంపొందిస్తే ఇతర జీవరాసులకు హాని కల్పించవచ్చునని సూచించారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ టమోటా సాగులో మొదటి నుంచి పాటించాల్సిన విధానాలకు తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించేందుకు రైతులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగప్రసాద్, ఉద్యానఅధికారి ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి, కెబికే శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సంఘం నాయకుల ఎన్నికల నిర్వహణ

కురబలకోట, జులై 27 ప్రభాతవార్త :

పాఠశాల విద్యార్థి, తరగతి విద్యార్థి సంఘం నాయకులను ఏ విధంగా ఎన్నుకునే విధానాన్ని శనివారం విశ్వం సిబిఎస్ఈ పాఠశాలలో నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో ప్రైమరీ, సెకండరీ, సీనియర్ సెకండరీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎలక్షన్‌లో ఎస్‌పిఎల్. ఏఎస్‌పిఎల్ బాల బాలికలను ఏ విధంగా ఎన్నుకునేది నిర్వహించారు. దీంతో సాధారణ ఎన్నికల విధానంపై విద్యార్థలకు అవగాహన కల్పించారు. ఈ ఎన్నికల్లో విజేతలు అయిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రోజీరిన్ ప్రియ, వైస్ ప్రిన్సిపాల్ జీవన్, అడ్వయిజర్ కాశయ్యలు పాల్గొన్నారు.

## కబ్జా కోరల నుంచి మసీదుభూమి స్వాదీనం

కురబలకోట, జులై 27 ప్రభాతవార్త :

కబ్జారాయుళ్ళ దౌర్జన్యాలను అరికట్టాలని శనివారంకొత్త మసీదు కమిటీ సభ్యులు మసీదుకు చెందిన భూమిలో నిరసన వ్యక్తం చేశారు. కబ్జారాయుళ్ళ ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయని వారిపై కఠిన చర్యలు చేపట్టాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాసుబుక్కు మంజూరు చేయాలని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కబ్జారాయుళ్ళకు అధికారులు వత్తాసు పలికారని ఆరోపించారు. ఇందులో భాగంగా కబ్జా రాయుళ్ళ నుంచి కురబలకోటలోని కొత్త మసీదుకు చెందిన భూమిని శనివారం ముస్లిం మైనార్టీలు స్వాధీనం చేసుకొన్నారు. కొత్తమసీదుకు చెందిన భూమి ఓ ప్రైవేటు కళాశాలకు సమీపంలో నాలుగులైన్ల రోడ్డుకు దగ్గరలో ఏడు ఎకరాల 66.5సెంట్లు భూమి ఉంది. ఇందులో విలువైన 80సెంట్లు భూమి కబ్జాకు గురైంది. ఈ భూమిని కబ్జారాయుళ్ళు ప్లాట్లు వేసి విక్రయించారు. కొన్ని సంవత్సరాలుగా మసీదుకు చెందిన భూమిని సర్వేచేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసి మసీదుపేరిట పాసుపుస్తకం మంజూరు చేయాలని కమిటీ సభ్యులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. ఇందులోని భూమి అన్యాక్రాంతానికి గురైంది. ఇటీవల సర్వే చేసి హద్దులు చూపాలని మండల అధికారులను కోరడంతో సర్వేయర్ హద్దులు చూపడంతో భూమిని రాళ్ళు నాటుకొని స్వాదీనం పరుచుకొన్నారు. జంగావారిపల్లె సయ్యద్‌వల్లీ రహీంసాబ్, అహమ్మద్, బాబా, రఫి, బావాజి, ఖాదర్‌వల్లీ, ఎరసానుల్లా, ఖాజా, పూలవల్లి అధికసంఖ్యలో ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు

చిన్నమండెం, జులై 27, ప్రభాతవార్త :



రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాలతో మండలంలోని మల్లూరు గ్రామంలోని బెల్లంవాండ్లపల్లెలో మంచినీటి సమస్య పరిష్కారానికి శనివారం బోరు వేయడం జరిగింది. బెల్లంవాండ్లపల్లె గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గ్రామస్తులు తమ గ్రామంలో నీటి సమస్య పరిష్కరించాలని మంత్రిని కోరగా వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి జిల్లా పరిషత్ నిధులతో శనివారం బోరువేయడం జరిగింది. అన్నమయ్య జిల్లాలో ఎక్కడ నీటి సమస్య ఉన్న వెంటనే మంత్రి స్పందించి నీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టడంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

రాజంపేట, జులై 27 ,ప్రభాతవవార్త :



రాజంపేట నియోజకవర్గంలో ఎంతో కాలంగా ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాజంపేట సబ్ కలెక్టర్ మానిదియా దేవిని కోరారు. శనివారం ఆయన నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్‌ను రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్‌నాథ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి ఆమెకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట ప్రజల సమస్యల పరిష్కారానికి ఐఏయస్ స్థాయి అధికారులు ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వం ఇలాంటి అధికారులను నియమిస్తే ప్రజా సమస్యలఉ కూడా పరిష్కారం అవుతాయని కోరుచున్నామన్నారు. ఈయనతో పాటు రాజంపేట మున్సిపల్ ఛైర్మెన్ కోలా శ్రీనివాసులు రెడ్డి అన్నమాచార్య యూనియన్ కళాశాల చొప్పా ఎల్లారెడ్డిలు కూడా ఆయనతో కూడా ఉన్నారు.

## ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ను కలసిన ఏల్లటూరు

రాజంపేట, జులై 27, ప్రభాతవవార్త :



జనసేన పార్టీ అదినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాజకీయ కార్యదర్శిగా ఉండి జనసేన నుంచి తొలి ఎమ్మెల్సీగా ఎన్నికైన పిడుగు హరిప్రసాద్‌ను జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఎల్లటూరు శ్రీనివాసరాజు శనివారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయనతో రాజంనేట నియోజక వర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గంలో ఎంతో కాలం నుంచి పరిష్కారం కాని సమస్యలను ఆయనతో చిర్చించారు. జనసేన పార్టీ నాయకుడు ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు రాష్ట్రమంతటా ప్రజల్లోనూ, యూత్ లోనూ ఇమిడి ఉన్నాయన్నారు. రాజంపేట అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించి సహకరించాలని కోరారు.

## కులం పేరుతో దూషించారని కేసు నమోదు

రామాపురం, జులై 27, ప్రభాతవార్త:

మండలంలోని కల్పనాయుని చెరువు పంచాయతీ గాలంగుండ్లపల్లె హరిజనవాడకు చెందిన కాసిపోగుల సోనియాను అదే పంచాయతీకి చెందిన నరసాల దిలీప్ ఆమెను కులం పేరుతో దూషించాడని ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.వి.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కల్పనాయుని చెరువు పంచాయతీ గాండ్లగుండ్లపల్లి హరిజనవాడ చెందిన కాసిపోగుల సోనియా ఆడపల మాలపల్లె చర్చీలో జరుగుతున్న ఉత్సవాలకు 26వ తేదీ ఉదయం మనుషుల కోసం వ్యాన్‌లో అగ్రహారం హరిజనవాడకు వెళ్లి అక్కడ ఉన్న పిల్లలను పెద్దలను మహిళలను చర్చికి రావాలని వ్యాన్‌లో ఎక్కించుకొని వస్తుండగా అదే గ్రామానికి చెందిన చరసాల దిలీపు సైకిల్ మోటారుపై వెళ్లి వ్యాన్‌ను అడిగించారనీ వ్యానులో పిల్లలను పెద్దలను తీసుకెళ్తున్నారని సోనియాను అడిగారని పిల్లలను చర్చికి తీసుకెళ్తున్నారని చెప్పడంతో వెంటనే దిలీప్ స్పందించి మత మార్పిడి చేస్తున్నట్లుగా ఆమెను నిలదీశారని అనంతరం ఆమెను కులం పేరుతో దూషించారని శనివారం రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దిలీప్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణం

రామాపురం, జులై 27, ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో రామాపురం రెవెన్యూ కార్యాలయానికి తహసీల్దారుగా శ్రీనివాసులు వచ్చారు. ఎన్నికల అనంతరం తిరిగి శనివారం సత్యసాయి జిల్లాకు బదిలీపై వెళ్లారు. కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఈ జిల్లాకు వచ్చినప్పటికి స్థానికంగా అధికారులు సిబ్బంది ప్రజలు సహకరించడం సంతోషకరమన్నారు. అనంతరం ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు సర్వేయర్ నాగలక్ష్మీ, ఏఎస్ఓ వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

## పెన్షన్లు 2వ తేదీ మధ్యాహ్నం లోపు పంపిణీ చేయాలి

రామాపురం, జులై 27, ప్రభాతవార్త:

మండలంలోని 13 గ్రామ పంచాయతీలోని పింఛను దారులకు 2వ తేదీ మధ్యాహ్నం లోపు పంపిణీ చేయాలని ఎంపీడీవో ప్రభాకర్ సచివాలయ సిబ్బందికి తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ సర్వర్ 1వ తేదీ, 2వ తేదీ మధ్యాహ్నంలోపు అందుబాటులో ఉండి పింఛన్లు పొందాలన్నారు. అనంతరం సర్వర్ పని చేయదని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది పింఛను దారులకు సకాలంలో పింఛన్లు అందజేయాలన్నారు.

## రాఘవ రాజాపురంలో పారిశుద్ధ పనులు

రైల్వేకోడూరు, జులై 27, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు మండలంలోని రాఘవ రాజుపురం గ్రామం నందు సర్పంచ్ ఆర్ వి రమణ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న వర్షాకాలం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులను అదుపులో ఉంచాలనే ఉద్దేశంతో పారిశుద్ధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి చెట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా మురికి గుంతలను పూర్తిగా నిలువ ఉన్న నీటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లి వీధుల్లో ఉన్న చెత్తను తీసివేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా రాఘవరాజాపురం గ్రామంలో అన్ని వీధులను పరిశుభ్రపరిచి బ్లీచింగ్ చల్లి అపరిశుభ్రతను తొలగించినట్లు ఆర్ వి రమణ తెలిపారు.

## జనసేన సభ్యత్వానికి పెరిగిన జనాదరణ

రైల్వేకోడూరు, జులై 27, ప్రభాతవార్త:



రాష్ట్రంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన సభ్యత్వం క్రియాశీలక కార్యక్రమానికి ప్రజలు ప్రజాదరణ చూపిస్తున్నారని రైల్వేకోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ అన్నారు. శనివారం రైల్వేకోడూరు మండలంలోని జనసేన కార్యాలయం నందు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన మరో మారు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఏ పార్టీ చేపట్టని సభ్యత్వ నమోదుకు జనాదరణతో ఎంతో దినదినాభివృద్ధి అభివృద్ధికి సభ్యత్వం పెరుగుతున్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఈ నెల 18 నుండి 28 వరకు ఎంతో సుఖసంతోషంగా సభ్యత నమోదుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా సభ్యత్వానికి 500 రూపాయలు కడితే ఐదు లక్షలు ఇన్సూరెన్స్ తదితర లాభ దాయక వనరులు చేకూరుతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని నియోజవర్గాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని పవన్ కళ్యాణ్ నాయకత్వానికి ప్రజలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, పగడాల వెంకటేష్, చంద్రశేఖర్ కారు మంచి సంయుక్త. వరి కూటి నాగరాజు, కొండేటి వెంకటరమణ, కొక్కంటి మహేష్, వెంకటరమణారెడ్డి, విజయకుమార్, మహేష్ రాజాతో పాటు పలువురు జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్యను బట్టి టీచర్లను నియమించాలి



**మదనపల్లెక్రైం, జులై 27 ప్రభాతవార్త :**
విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాలని యూటిఎఫ్ నాయకులు శనివారం మదనపల్లె డివైఈఓ పురుషోత్తంకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని వివేకానంద మున్సిపల్ హైస్కూల్, రామిరెట్టి లేవుట్‌లో 1050మంది విద్యార్థులకు గానూ కేవలం ఒక్క తెలుగు, హిందీ టీచర్లు కలరని తెలిపారు. వాల్మీకినగర్ మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో 210మంది విద్యార్థులకు కేవలం నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. చంద్రాకాలనీ, మాయాబజార్, నెహ్రూమున్సిపల్, అమ్మచెరువుమిట్ట తదితర పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరని వారు తెలిపారు. దీంతో పరీక్షల సమయానికి సిలబస్ పూర్తికాక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రవిప్రకాష్, సుధాకర్, విజయకుమార్, మల్లేశ్వర్‌బాబు, సుబ్రమణ్యం, గాలి రవీంద్ర, సుధాకర్‌నాయుడు, పురం వెంకటరమణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్లు ఫోల్డర్స్ పంపిణీ

**కురబలకోట, జులై 27 ప్రభాతవార్త :**




కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంకు చెందిన ఇంటర్ విద్యార్థులకు శనివారం రీడో సంస్థ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు ఫోల్డర్స్ ఫైల్స్ ఎంఈఓ ద్వారకనాథ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విలువైన సర్టిఫికెట్లను ఈ ఫోల్డర్స్‌లో భద్రపరుచుకోవాలని కోరారు. సర్టిఫికెట్లు జీవితాంతం ఉపయోగపడుతాయని వాటిని ఎలా భద్రపరుచుకోవాలో వివరించారు. ఈకార్యక్రమంలో రీడోసంస్థ ప్రధాన కార్యదర్శి ఐలా ఈశ్వరయ్య, ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అబ్దుల్‌కలాం వర్థంతి వేడుకలు

**మదనపల్లెక్రైం, జులై 27 ప్రభాతవార్త :**
పట్టణంలోని స్థానిక హైస్కూల్‌లో ఏపిజే అబ్దుల్‌కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన వర్థంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజంపేట బిజెఇప జిల్లా ప్రధానకార్యదర్శి ఆకుల క్రిష్ణమూర్తి మాట్లాడుతూ కలాం చిన్నప్పుడు ఎగురుతున్న విమానాలు చూసి విమానంలో ప్రయాణించాలని కలలు కని రాకెట్లును తయారు చేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. రాజంపేట ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ కలాం తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజంతుల్లా ఖాన్, బిజెపి సీనియర్ నాయకులు పూల నాగరాజు, పట్టణ ప్రధానకర్యదర్శి కోసూరి భవాని యువ మోర్చా పట్టణ అధ్యక్షులు సంతోష్, పల్లస్వామినాయక్, రెడ్డి పాల్గొన్నారు.

## క్రీడల్లో మంచి విజయాలను సాధించాలి



**వేంపల్లె, జులై 27, ప్రభాతవార్త ః**
ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో మంచి విజయాలను సాధించాలని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటి ఛైర్మన్‌నిమ్మకాయల షేక్ దర్బార్ ఆకాంక్షించారు. శనివారం వేంపల్లెలోని జడ్పీ క్రీడామైదానంలో రాష్ట్రస్థాయి టార్గెట్‌బాల్ ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయా జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకు వెళ్లాలని, అప్పుడే అనుకున్న విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. రాష్ట్రస్థాయి టార్గెట్‌బాల్ ఎంపిక పోటీలు వేంపల్లెలో నిర్వహించడం సంతోషకరం అన్నారు. టార్గెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షురాలు సంధ్య మాట్లాడుతూ కడప, అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలతో పాటు ఆయా జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టార్గెట్‌బాల్ సౌత్ జోన్ ఛైర్మన్ రేవంత్, గండి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రశేఖర్, టీడీపీ నాయకులు షాకీర్, రెడ్డికిషోర్, రామాంజనేయరెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం



**వేంపల్లె, జులై 27, ప్రభాతవార్త ః**
పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరమవుతాయని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. వేంపల్లె మండలంలోని అలవలపాడులో శనివారం తాళ్లపల్లె పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి ఫీవర్, లార్వాసర్వేలు చేపట్టారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తసీఉకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో దోమకాటు ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, తదితర వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. హెల్త్ ఎడ్యుకేటరు షఫివున్నీసా డయేరియాపై అవగాహన కల్పించారు. డయేరియా బారిన పడకుండా ఉండేందుకు జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరత్నం, సూపర్‌వైజరు వెంకటలక్ష్మి, సిబ్బంది ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలు ఢీ - ఒకరి మృతి

**తొండూరు, జులై 27, ప్రభాతవార్త ః**



తొండూరు మండలంలోని సంతకొవ్వూరు-గంగనపల్లె మార్గం మధ్యలో శనివారం తెల్లవారుజామున ఎదరెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నట్లు ఎస్సై లక్ష్మినారాయణ తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. సంతకొవ్వూరు గ్రామానికి చెందిన రామిరెడ్డి సుదర్శన్‌రెడ్డి శనివారం తెల్లవారుజామున ద్విచక్రవాహనంపై తోట దగ్గరకు బయలు వెళ్లి పనులు ముగించుకుని ఇంటికి బయలుదేరారు. ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. దీంతో సుదర్శన్‌రెడ్డి తలకు తీవ్ర గాయాలు కావడంతో పులివెందుల గంగిరెడ్డి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలిస్తుండగా దారి మధ్యలో మృతిచెందినట్లు తెఇలపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సబ్‌కలెక్టరేట్ అగ్ని ఘటనపై ముమ్మరంగా సిఐడి దర్యాప్తు

**- పోలీసుల అదుపులో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకాచలపతి - భయం గుప్పిట్లో మదనపల్లె వైకాపా కీలకనేతలు**





**మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :**
సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాద ఘటనకు సంబంధించి సిఐడిచే ముమ్మరంగా దర్యాప్తు జరుగుతోంది. ఆరవ రోజు శనివారం దర్యాప్తును కొనసాగించారు. ఈ ఘటనకు సంబంధించి మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకాచలపతి, వైకాపా నేతలు బాబ్‌జాన్, బండపల్లె అక్కులప్పలను పోలీసులు విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకొన్నారు. వీరిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం పట్ల మదనపల్లె నియోజకవర్గంలోని వైకాపా నేతల్లో భయాందోళన నెలకొంది. మూడవ రోజు భూ బాధితులు సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెల్లువులా వచ్చారు. సబ్‌కలెక్టరేట్ వద్ద బారులు తీరి అర్జీలతో నిలబడ్డారు. సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ ఆదేశాలతో అర్జీదారులు అందరూ సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఏటకు అందజేశారు. ఓ వైపు అగ్నిఘటనకు సంబంధించి ఆర్డీఓలు మురళీప్రసాద్, హరిప్రసాద్‌లు, సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ముగ్గురు ఉద్యోగులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరితో పాటు కార్యాలయంలోని వివిధ శాఖలకు సంబంధించి పలువురిని విచారించడం జరిగింది. విచారణలో భాగంగా మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకాచలపతిని శనివారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పట్టణమంతా చర్చనీయాంశమైంది. ఆయన అనంతరం అక్కులప్పను సాయంత్రంగా పోలీసులు విచారణ నిమిత్తం తీసుకోవడం పట్ల వైకాపా నేతల్లో ఆందోళన నెలకొంది. అగ్నిఘటనకు సంబంధించి ఫోరెన్సిక్ నివేదిక రాగానే నిజాలు తెలుస్తాయని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సిసోడియా వెల్లడించిన విషయం తెలిసిందే. రెండు రోజుల్లో ఈ ఘటనకు సంబంధించి కీలకమైన ఆధారాలు లభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లాఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు ఆధ్వర్యంలో సిఐడి పోలీసులు ఆరు బృందాలుగా ఏర్పడి అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కీలకమైన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్‌మిల్ మాధవరెడ్డి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిల అనుచర వర్గాన్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వారి ఇళ్లల్లో సోదాలు నిర్వహించి కీలకమైన డాక్యుమెంట్లు కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందని ప్రచారం జరుగుతోంది. డికెటి, చుక్కల భూములు, 22-ఎ భూ ఆక్రమణలకు సంబంధించి అగ్నిప్రమాద ఘటనలో కేసు అనేక మలుపులు తిరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏ క్షణంలో ఎవరిని విచారణ నిమిత్తం తీసుకెలుతారోనని ఓ మెస్తాదు నాయకుల్లో ఆందోళన నెలకొంది.

## పెరుగుతున్న కాలుష్యం- తరుగుతున్న వనరులు



**కడప, జూలై 27 ప్రభాతవార్త :**
ప్రస్తుత పరిస్థితులలో కాలుష్యం పెరిగి జనజీవనం అస్తవ్యస్థంగా పెరిగి వనరులు తగ్గి మానవ మనుగడ కష్టతరంగా మారిందని మలేషియాలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ ఇస్మాయిల్ అన్నారు. ప్రభుత్వ పురుషుల కళాశాల జంతుశాస్త్రశాఖ వారి ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిని సాధించడంలో పర్యావరణ సవాల్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రధానాచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం- తరుగుతున్న వనరులు వీటన్నిటి దృష్ట్యా ఇలాంటి సదస్సులు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సదస్సులో పిలిప్పిన్స్‌మెరిచే మాట్లాడుతూ పెరుగుతున్న సముద్ర ఆమ్లీకరణను తగ్గించడంలో సీగ్రాస్ లేదా సముద్ర గడ్డి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత పట్టణీకరణలో పెరుగుతున్న అనారోగ్యం దృష్ట్యా సాంప్రదాయ పానీయాల యొక్క లాభాలు మరియు వాటియొక్క ఆవశ్యకతను ఇస్మాయిల్ వివరించారు. ఈసీఓఆర్ డైరెక్టర్ జిష్ణు మాట్లాడుతూ పెరుగుతున్న పర్యావరణ కాలుష్యం ద్వారా మానవ ఆరోగ్యం ఏవిధంగా ప్రభావితం చేయబడుతుంది. వీటికి అవసరమైన ప్రత్యామ్నాయ విధి విధానాల ద్వారా సుస్థిర అభివృద్ధిని ఏవిధంగా సాధించవచ్చో అనే అంశాలను వివరించారు. కన్వీనర్ డాక్టర్ సావిత్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రవిశేఖర్, పర్యావరణ సమక్షంలో ఎదుర్కొనే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ రామచంద్ర, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నాగేంద్రకుమార్, మహేష్, అపర్ణ, వివిధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదుపై ఎమ్మెల్సీకి వివరించిన మురళికృష్ణ

**బద్వేలు, జులై 27 ప్రభాతవార్త :**



జనసేన సభ్యత్వ నమోదుపై జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి మరియు పార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌కు బద్వేలు జనసేన నాయకుడు తుడిమెళ్ల మురళీకృష్ణ పేర్కొన్నారు. అలాగే ఆయన కూడా పలు విషయాలపై కూలంకషంగా చర్చించి క్రియాశీలక సభ్యత్వంపై అడితెలుసుకోవడం జరిగిందన్నారు. అలాగే 300 సభ్యత్వాలు పూర్తి చేసినందునను తనను ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.

## డెమోక్రటిక్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

**బద్వేలు, జులై 27 ప్రభాతవార్త :**
అట్లూరు మండల డెమోక్రటిక్ అధ్యక్ష, కార్యదర్శులుగాముత్యాల వెంకటేష్, గొల్లపల్లి అరుణ్‌లను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు రవిశంకర్, విద్యాధర్‌లు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం బద్వేలు డెమోక్రటిక్ పీఆర్‌టీయూ ప్రాంతీయ కార్యాలయం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగిందని తెలిపారు. ఇందులో అట్లూరులో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వెంకటేష్, అలాగే ముతుకూరులో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గొల్లపల్లి అరుణ్‌కుమార్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెమోక్రటిక్ పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉపాధ్యాయ సేవాదళ్ పేరుతో విద్యార్థులకు అండదండలుగా ఉంటూ సామాజిక సేవా కర్యాక్రమాలు చేస్తుందని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యను తీర్చడంలో డెమోక్రటిక్ పీఆర్‌టీయూ ముందుంటుందన్నారు. అలాగే విద్యార్థులకు సహాయం చేయడంలో ముందుంటూ తమ దృష్టికి వచ్చిన న్యాయమైన సమస్యలను తీర్చేందుకు అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాపై తీరు మారకపోతే చర్యలు

**రాజంపేట అర్బన్, జులై 27, ప్రభాతవార్త:**



వైకాపా ఇసుక అక్రమ రవాణాపై అధికారుల తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు స్పష్టం చేశారు. వైసిపి నేతలు ఇసుక అక్రమ రవాణాకు సహకారం అందిస్తున్న అధికారులపై ఆయన ధ్వజమెత్తారు. శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగానిక బాసటనిస్తూ వేగంగా ఆంధ్రప్రదేష్ అభివృద్ది చెందాలనేటువంటి కీలకమైన నిర్ణయాలలో భాగంగా ఇసుకను ఉచితంగా ఇస్తే అటు భవణ నిర్మాణ కార్మికులు, ఇటు నిర్మాణరంగం ఊపందుకుంటుందని ఎన్డీఏ ప్రభుత్వం ఉచిత ఇసుక తీసుకొచ్చిందన్నారు. ఉచిత ఇసుక విధానం అమలవుతున్నప్పటికి, ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని, అక్రమ రవాణాపై ఎస్‌ఈబి, పోలీస్ అధికారులు నిర్లక్ష్యం తగదని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే రాజంపేటకు ఇసుక రీచ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపామని, తొందరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలియజేశారు. తక్షణమే ఇసుక అక్రమ రవాణాపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తీవ్రమైన పరిణామాలు అధికారులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా మాజీ డైరెక్టర్ గుల్జార్ బాష, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రమణ్యం నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రమణ్యం నాయుడు, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్‌రాజు, పట్టణ మైనారిటి అధ్యక్షులు ఎస్కే కరీం, మాజీ కౌన్సిలర్ జీలాని బాష, సీనియర్ నాయకులు తుపాకుల బాష తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నాటండి.. ప్రకృతిని కాపాడండి : హెడ్మాస్టర్ జయన్న




**సుండుపల్లె, జులై 27, ప్రభాతవార్త:**
మండల కేంద్రానికి సమీపంలో సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తహ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ప్రధానోపాధ్యాయుడు జయన్న మాట్లాడుతూ చెట్లు నాటడం వలన ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటడంతో కాలుష్యం ఇతర వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుందని వాటి ఉపయోగాలు వివరించారు. క్షేత్ర స్థాయిలో మార్పు దిశగా వృక్షో రక్షిత రక్షితః అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రకృతిని మంచి వాతావరణాన్ని పెంపొందించుకోవడం కోసం పర్యావరణ పరిరక్షణకు సంబంధిత అధికారులు కూడా ప్రజలలో అవగాహన కల్పించడానికి తగు చర్యలు తతీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత గంతల చెన్నకృష్ణ, హెడ్మాస్టర్ జయన్న, ఎంఈవో రవీంద్ర నాయక్, వెంకటరమణ, శ్రీనివాసులు, పద్మావతి, ఎన్డీయే కూటమి నేతలు జనసైనికులు పలువురు జనసేన, తెదేపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ అంజి పార్థివ దేహానికి నివాళి



**సుండుపల్లె, జులై 27, ప్రభాతవార్త:**
సుండుపల్లె మండలం చేరుకువాండ్లపల్లి గ్రామంలో పసుపులేటి ఆంజినేయులు పార్థివ దేహానికి నివాళులను రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వైసీపీ మండల నాయకుడు అజయ్‌రెడ్డి, ఆరంరెడ్డి, రామస్వామిరెడ్డి, రెహమాన్‌ఖాన్, మహేష్‌రెడ్డి, జయచంద్ర, రమణ, శేఖర్‌రెడ్డి, పాపన్న గారి పల్లి బాబురెడ్డి, నాగార్జున, రాజారెడ్డి, సుండుపల్లి నాయకులు పాల్గొన్నారు.

## మట్కా బీటర్ అరెస్ట్

**కడప క్రైం, జులై 27, ప్రభాతవార్త:**
కడప నగరంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో చెన్నూరు బస్టాండు సమీపంలో మట్కా రాస్తున్న రవీంద్రనగర్‌కు చెందిన షే క్ ఫైరోజ్‌ను శనివారం మధ్యాహ్నం సీఐ భాస్కర్‌రెడ్డి తమ సిబ్బం దితో కలిసి అరెస్టు చేశారు. రూ.5150 నగదును, రెండు మట్కా స్లిప్‌లు, బాల్‌పెన్నును సీజ్ చేశారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**జమ్మలమడుగు, జులై 27, ప్రభాతవార్త:**
ఈనెల 28వ తేదీ ఆదివారం జమ్మలమడుగు పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల శ్రీనివాస డిగ్రీ కాలేజీ సమీపంలోని రిపబ్లిక్‌లో దేవగుడి శంకర్‌రెడ్డి సుబ్బరామిరెడ్డి ట్రస్ట్ ద్వారా ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ ఉచిత శిబిరంలో క్యాన్సర్, గుండె, బీపీ, షుగర్, కీళ్ళ, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్న వారికి అనుభవం ఉన్న వైద్య నిపుణులతో చికిత్స శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు జరుగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడుదాం



**లక్కిరెడ్డిపల్లె, జులై 27, ప్రభాతవార్త:**
మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివ శంకర్ రెడ్డి పేర్కొన్నారు శిక్ష సప్తహ కార్యక్రమంగా మోడల్ స్కూల్ కస్తూర్బా గురుకుల పాఠశాల మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం పర్యావరణకు తోడ్పాటు అవుతుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన అన్నారు కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి మాట్లాడుతూ మార్పులు ఆక్షన్ మంచి గాలి వస్తుందని దీంతో పచ్చదనం మానవళి మనుగడకు ఎంతో తోడ్పడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగయ్య విజయభారతి శ్రీనివాసులు మార్తమ్మ శ్వేత పి ఈ టి షర్మిల విద్యార్థుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**గాలివీడు, జులై 27(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని స్థానిక బ్రాహ్మణవీధిలో కొలువైవున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆనంద్ ఆచార్యులు స్వామి వారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి శ్రీవారికి ఇష్టమైన తులసీ దళాలతో పూజలు చేశారు. అనంతరం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం బ్రాహ్మణవీధి ఆలయ విశిష్టత, మహత్యం గురించి భక్తులకు వివరించారు. అలాగే శ్రావణ మాసాల్లో శ్రీవారి ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు ఇత్యాది కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## రైలు నిలుపుదల పెంచిన రైల్వే అధికారులు

**నందలూరు, జులై 27, ప్రభాతవార్త:**
నందలూరు రైల్వే కేంద్రం రైలు నిలుపుదల పెంచిన రైల్వే అధికారులు గతంలో ఇచ్చిన కొల్హాపూర్ నుండి తిరుపతికి వెళ్లే రైలు(17415), తిరుపతి నుండి కొల్హాపూర్ కు వెళ్లే(17416) మరియు విశాఖపట్నం నుండి కడపకు వెళ్లే రైలు (17487) రైలు లకు గతంలో ఇచ్చిన తాత్కాలిక అనుమతులు పూర్తి అయిన నేపథ్యంలో తిరిగి వాటిని నందలూరు లో నిలుపుదల చేసే విధంగా గుంతకల్ డివిజనల్ స్థాయి అధికారి ఉత్తర్వులు పంపడం జరిగింది. గతంలో నాయకులు పలు రైళ్ల నిలుపుదల కోసం చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయని చెప్పవచ్చు.

## ఒక మిస్సైల్ మెన్ ఏపీజే అబ్దుల్ కలాం



**కడప కార్పొరేషన్, జులై 27, ప్రభాతవార్త:**
మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలో టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన ఏపీజే అబ్దుల్ కలాం వర్థంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా మాట్లాడుతూ దేశానికి అను బాంబు ఇచ్చిన ఘనత అబ్దుల్ కలాంకు చెందుతుందన్నారు. అతి సామాన్యమైన కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి శాస్త్రవేత్తగా భారతదశానికి ఎన్నో ఉపగ్రహాలను అంతరిక్షంలో పంపించి ప్రపంచంలోనే శాస్త్రీయ రంగంలో భారతదేశానికి ఒక గుర్తింపు తెచ్చారన్నారు. భారతదేశం ఏపీజే అబ్దుల్ కలాంను ఒక మిస్సైల్ మెన్‌గా అభినందించిందని తెలిపారు. 2002లో అప్పటి ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి దానికి ఒక దిక్సూచిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఆహ్వాన కమిటీ సభ్యులు హసన్‌బాషా, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ గుంటూరు మాజీ వర్క్ బోర్డు అధ్యక్షుడు, మంగళగిరి టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇబ్రహీం, హరిబాబు, భాస్కర్‌రెడ్డి, వల్ల రాము పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి తల్లిపేరు మీద ఒక మొక్కను నాటాలి



**పీలేరు, జూలై 27 ప్రభాతవార్తః**
సమాజంలో ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని డీఈఓ శివప్రకాష్‌రెడ్డి విద్యార్థులు సూచించారు. శిక్షణ సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పర్యావరణ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ వేగంగా అంతరించిపోతున్న అడవుల కారణంగా అనూహ్య పరిణామాలు సంభవించి మానవ మనుగడకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. పెరిగిపోయిన వాహన కాలుష్యం కారణంగా చివరకు ఆక్సిజన్ బదులు కార్బన్‌డైఆక్సైడ్ పీల్చుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రోజు రోజుకి ఓజోన్ పొర పలుచబడడం కారణంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రతి విద్యార్థి తన తల్లిపేరిట ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని తెలియజేశారు. అంతే కాకుండా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ప్రతి ఉన్నత పాఠశాలలో ప్రహరీక్లబ్‌లు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడిచారు. గత ఏడాది జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2.49లక్షల మంది విద్యార్థులు ఉండగా ఈఏడాది ఆసంఖ్యను దాటుతామన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో 20 మందికి మించి విద్యార్థులు ఉన్న పాఠశాలలో మరో ఉపాధ్యాయుని నియమిస్తామన్నారు. అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు లోకేశ్వరరెడ్డి, పద్మావతమ్మ, పాఠశాల హెచ్ఎంనటరాజన్, సీఆర్పీలు మురళీధర్‌రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


